# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 369 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం ● 24, జులై 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## త్వరలోనే సెమీ డే రెసిడెన్షియల్స్

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం):** ఎడ్యుకేషన్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డే స్కూల్ కాకుండా సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ప్రకటించారు. ఇప్పుడున్న ప్రభుత్వ విద్యకంటే నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వివరించారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ... ఒక్కో పాఠశాల కోసం రూ.80 నుంచి రూ. 100 కోట్లు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. ఒక్రేజ్, బిర్లా ఓపెన్ స్కూల్స్ మిగతా.. 2లో

## వికసిత్ భారత్ బడ్జెట్..
# కుర్చీ బచావో బడ్జెట్!

- తెలంగాణపై కేంద్రం కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది
- బడ్జెట్లో తెలంగాణ పదాన్ని నిషేధించారు
- సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది బోగస్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం):** తెలంగాణపై కేంద్రం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కేంద్రం ప్రవేశపెట్టింది వికసిత్ భారత్ బడ్జెట్ కాదు.. కుర్చీ బచావో బడ్జెట్... అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. వికసిత్ భారత్



2047 బడ్జెట్లో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందన్నారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్వయంగా నేనే మూడుసార్లు ప్రధానిని కలిసి తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరా. వివక్ష లేని, వివాదాలు లేని సత్సంబంధాలు ఉండాలని, అభివృద్ధికి సహకరించాలని కోరాం. రాష్ట్రానికి వచ్చినప్పుడు అభివృద్ధి విషయంలో పెద్దన్నలా వ్యవహరించాలని ప్రధానికి చెప్పాం. వివక్షను తొల గించి నిధులు కేటాయించాలని కోరాం. మొత్తం బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు.

తెలంగాణ అనే పదాన్ని పలకడానికే కేంద్రం ఇష్టపడటంలేదు. వారి మనసులో ఇంత కక్ష ఉందని తెలంగాణ ప్రజలు అనుకోలేదు. పునర్వి భజన చట్టాన్ని ప్రస్తావిస్తూ ఏపీకి కేంద్రం నిధులు కేటాయించింది. మరి పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు నిధులు ఎందుకు మిగతా.. 2లో




# ఇది సామాన్యుడి బడ్జెట్

- రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్
- గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు
- మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్లో పెద్దపీట
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జూలై23(నమస్తే ఉదయం):** కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇది సామాన్యుడి బడ్జెట్ అని అభివర్ణించారు. రు. 32.07 లక్షల కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో వ్యవసాయ, పారిశ్రామిక, చిన్న తరహా పరిశ్రమలు, వేతన జీవులకు ఊరటనిచ్చిన అంశాలున్నట్లు వివరించారు.

### 2024 బడ్జెట్లో ముఖ్యాంశాలు

మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్లో పెద్దపీట
- రూ.11.11 లక్షల కోట్లు కేటాయించిన కేంద్రం
మహిళాభివృద్ధికి రూ.3 లక్షల కోట్లు
గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు
అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లు
వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు
స్టాంప్ డ్యూటీ పెంచుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి
మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీతగ్గింపు
ముద్రలోన్ పరిమితి రూ.20 లక్షలకు పెంపు
యువత కోసం ఐదు పథకాలతో పీఎం ప్యాకేజ్
విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు
కోటి ఇళ్లకు సోలార్ ప్యానెళ్ల ద్వారా మిగతా.. 2లో

# ఇది దేశ హిత బడ్జెట్

- మోదీ విజనరీకి అద్దం పట్టేలా ఉంది
- మౌలిక రంగాలకు అత్యధిక నిధులు కేటాయింపు భేష్...
- వ్యవసాయం, విద్యకు పెద్దపీట వేశాం
- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యతనిచ్చారు
- తెలంగాణకు నిధులివ్వలేదనడం కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మూర్ఖత్వానికి నిదర్శనం
- తెలంగాణసహా దేశంలోని వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నిధుల కేటాయింపు
- హైదరాబాద్ బెంగళూరు ఇండస్ట్రీయల్ కారిడార్‌లో 210 కి.మీల తెలంగాణలో భాగమేననే విషయం తెల్వదా?
- బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని నిపుణులు తేల్చిన సంగతి మర్చిపోయారా?
- రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణ ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇచ్చే అంశాన్ని పొందుపర్చనిది మీరు కాదా?
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చురకలంటించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం):** నాగలికి రెండు ఎడ్ల మాదిరిగా అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ఉండేలా నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం గొప్ప బడ్జెట్‌ను రూపొందించింది. భారతదేశ ఉజ్వల



భవిష్యత్తుకు ప్రతీకగా ఉంది. 2047 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్‌ను నెంబర్ వన్‌గా చూడాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజనరీని సాకారం చేసే దిశగా బడ్జెట్ ను రూపకల్పన జరిగింది.

బడ్జెట్లో ఏకంగా 11 లక్షల 50 కోట్ల రూపాయలను మౌలిక రంగాల అభివృద్ధికి కేటాయించడం గొప్ప విషయం. దేశంపట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ కు నిదర్శనం. సామాన్యుడి మొదలు.. రైతులు, మహిళలు, మధ్య తరగతి ప్రజలు పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ఉంది. కోటి కుటుంబాలకుపైగాట ఇంటి అవసరాలను తీర్చేలా, 4 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించేలా బడ్జెట్లో ప్రతిపాదించడం సంతోషంగా ఉంది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1 లక్షా 50 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించడం ద్వారా రైతులపట్ల, వ్యవసాయం రంగంపట్ల మిగతా.. 2లో

## బడ్జెట్‌లో కార్మికుల కోసం అద్దె గృహాలు

- యువతకు ఉద్యోగాలు
- ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్

**న్యూఢిల్లీ,(నమస్తే ఉదయం):** పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాలను నిర్మిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. లోక్‌సభలో ఆమె మాట్లాడు తూ.. 500 పెద్ద కంపెనీల్లో కోటిమంది యువతకు



ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. వంద నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే తరహాలో పారిశ్రామిక పార్కులు, 12 విస్తృత స్థాయి పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్మికుల నివాసం కోసం పారిశ్రామిక కేంద్రాల్లో డార్మిటరీ తరహా ఇళ్లు నిర్మిస్తాం అని అన్నారు.

# సమతుల్య బడ్జెట్

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం):** కేంద్రంలో ఎన్డీయే నేతృత్వంలోని మోదీ ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్ నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టింది. దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి వారికి పన్ను ఆదా ప్రకటించింది. వీధి వ్యాపారుల నుంచి మొదలు రైతులు, పారిశ్రామికవేత్తల వరకు అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక మంత్రి నిర్మల బడ్జెట్ ప్రవేశపెట్టారు.

సబ్ కే సాథ్ సబ్ కా వికాస్‌లో భాగంగా.. -



పేదలను శక్తివంతం చేయడం, అన్నదాత ఉత్పాదక సామర్థ్యాలను పెంచేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

**పేదల కోసం:** 1 కోటి పట్టణ పేద, మధ్యతరగతి కుటుంబాల గృహ అవసరాలను తీర్చడానికి 10 లక్షల కోట్ల పెట్టుబడిని కేంద్రం బడ్జెట్‌లో ప్రతిపాదించింది.

**యువత కోసం:** 4 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేసింది.

**అన్నదాతల కోసం:** వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.5 లక్షల కోట్లు బడ్జెట్‌లో పెట్టాం.

**మహిళల కోసం:** మహిళలు, బాలికలకు లబ్ధి చేకూర్చే పథకాలకు రూ.3 లక్షల కోట్ల మేర ప్రతిపాదనలు చేసింది మోదీ సర్కారు.

**పన్ను చెల్లింపుదారుల కోసం:** పన్ను చెల్లింపుదారులకు ఉప శమనం కల్పించేలా పన్ను స్లాబ్‌లను మార్చింది. పెరిగిన స్టాండర్డ్ డిడక్షన్ ద్వారా 4 కోట్ల మందికి మేలు జరగనుంది.

## సీజనల్ వ్యాధుల నివారణకు
# ఇంటింటికి తిరిగి జన సర్వే

- సీజనల్ వ్యాధుల బారిన పడిన బాధితులకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది అండగా నిలవాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**హైదరాబాద్,(నమస్తే ఉదయం):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సిబ్బంది ఇంటింటికి తిరిగి జర సర్వే నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ లను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా మలేరియా, డెంగ్యూ లను అరికట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జర సర్వే మిగతా.. 2లో



# తెలంగాణకు ఇచ్చింది గుండుసున్నా

- బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా నిధులు సున్నా
- కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట
- ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు
- కేంద్ర బడ్జెట్‌పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందన

**హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం):** తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించాం. దక్కింది శూన్యం. రూ.48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రా లకు మాత్రమే పెద్దపీట వేశారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం.

తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు.

ఐఐఎం సహా నేషనల్ ఇన్ స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ నుంచి ముంబై- నాగపూర్, బెంగళూరు- చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదు.

తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు. తెలంగాణకి మరోసారి ఈ కేంద్ర



బడ్జెట్లో దక్కింది గుండుసున్నా.తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, బీహార్‌కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి.

స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ ఘటన మాకు తెలియజేస్తోంది. పార్లమెంట్ లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు.. 8 మంది ఎంపీలను మిగతా.. 2లో

# జూరాలకు కొనసాగుతున్న వరద

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 23(నమస్తే ఉదయం):** ఎగువ ప్రాంతంలోని అల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి వస్తున్న వరద నీటి ఉధృతితో పాటు కృష్ణానది జూరాల పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా వరద ఉధృతి జూరాలకు కొనసాగుతుంది. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటిని యధావిధిగా దిగువకు వదులుతూ వరద నీటిని నియంత్రిస్తున్నారు. జూరాల ప్రాజెక్టుపై ఆధారపడిన నెట్టెంపాడు, భీమా, ఎత్తిపోతల పథకాలతో పాటు కుడి, ఎడమ కాలువలకు సాగునీటిని యధావిధిగా విడుదల చేస్తున్నారు

మంగళవారం సాయంత్రం నాటికి జూరాల జలాశయంలో 317.560 మీటర్లస్థాయిలో 7.759 టీఎంసీల పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోగా జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి 1,65,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు 36 గేట్లను తెరచి దిగువకు 1,41,357 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. దీంతోపాటు విద్యుత్ ఉత్పత్తికి 29,433 క్యూసెక్కులు, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 1,500, భీమా లిఫ్ట్-1కు 1,300, కుడి, ఎడమ కాలువలకు 1,248 క్యూసెక్కుల చొప్పున జూరాల నుంచి 1,70,790 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.



## కెసిఆర్ అసెంబ్లీకి
# వస్తారా..రారా?

- ప్రస్తుతం రాజకీయా వర్గాల్లో ఇదే చర్చ
- బిఆర్ఎస్ ఎల్పీ భేటీకి ఐదుగురు ఎమ్మెల్యేల డుమ్మా
- మరో ఎమ్మెల్సీ చల్లా కూడా గైర్హాజరు


**హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం):** ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా..? లేదా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. మిగతా.. 2లో




## బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు

- భారీగా తగ్గిన బంగారం ధరలు
- బడ్జెట్ ప్రకటనతో 4వేలు తగ్గిన బంగారం

**హైదరాబాద్,జూలై23 (నమస్తే ఉదయం):** ఎన్డీయే ప్రభుత్వం మూడో దఫా తొలి బడ్జెట్‌లో బంగారం, వెండికి సంబంధించి కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించారు. దీంతో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.4000 తగ్గింది. ముంబైలో బంగారం ధర రూ.3531 తగ్గింది. పూణెలో బంగారం ధర రూ.3526 తగ్గింది. జలగావ్‌లో బంగారం మిగతా.. 2లో



# ఇది దేశ హిత బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)
మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది. వ్యవసాయ పరిశోధనలకు పుట్టిల్లుగా ఉన్న తెలంగాణకు ఈసారి బాగా మేలు జరగబోతోంది. విద్యారంగానికి అత్యధిక నిధులు కేటాయించి పెద్దపీట వేయడం జరిగింది. మహిళలు, బాలికలకు లబ్ధి చేకూర్చే పథకాలకు రూ.3 లక్షల కోట్ల మేర ప్రతిపాదనలు చేయడం గొప్ప విషయం. 4 కోట్ల మందికి మేలు కలిగేలా ట్యాక్స్ శ్లాబులను రూపొందించాం. తెలంగాణకు మొండి చేయి చూపారంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు అర్థరహితం.

వారి అవగాహనారాహిత్యా నికి నిదర్శనం. దేశంలో తెలంగాణసహా వెనుకబడిన 150 జిల్లాల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించ బోతోంది. శాఖల వారీగా బడ్జెట్‌లో ఈ అంశంపై స్పష్టత వస్తుది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని మాత్రమే రాష్ట్ర పునర్ విభజన చట్టంలో పొందుపర్చింది ఆనాటి యూపీఏ ప్రభుత్వమైతే...దానికి వంతపాడింది కేసీఆర్ అనే విషయం వాస్తవం కాదా? దీనిపై ఏర్పాటైన నిపుణుల కమిటీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యం కాదని తేల్చేన మాట వాస్తవం కాదా?

కేంద్రం సహకరించినా, సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీని ఏర్పాటు చేసి తీరు తుందని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ పదేళ్లలో ఏ సాధించారో సమాధానం చెప్పాలి.

పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని పునర్విభజన చట్టంలో పొందుపర్చిన యూపీఏ సర్కార్, వంతపాడిన కేసీఆర్‌లు... తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలనే అంశాన్ని ఎందుకు ఆ చట్టంలో ప్రస్తావించలేదో సమాధానం చెప్పాలి. పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ నాయకులు మీడియా ప్రకటనలకే తప్ప పరిమిత మయ్యారే తప్ప కాళేశ్వరం, పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా కోసం కనీస ప్రయత్నం చేయలేదు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)నుకూడా ఉద్దేశపూర్వకంగానే సమర్పించలేదు. వీళ్లా జాతీయ హోదా గురించి మాట్లాడేది?

వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కును ఎన్నడో ప్రకటించడంతో పాటు నిధులు కేటాయించిన తరువాత మళ్లీ దీనిపై మాట్లాడటం విడ్డూరంగా ఉంది. హైదరాబాద్ నుండి బెంగళూరు ఇండస్ట్రీయల్ కారిడార్‌లో భాగంగా తెలంగాణలోని 210 కి.మీల భాగం ఉంది. అందులో కేసీఆర్ దత్తత తీసుకున్న పాలమూరు జిల్లా పరిధి ఎక్కువగా ఉన్న సోయి కూడా ఆ పార్టీ నేతలు మర్చిపోయినట్లున్నారు.

రైల్వే వోరాలింగ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసిన సంగతిని మర్చి కోచ్ ఫ్యాక్టరీని ప్రస్తావించడం సిగ్గు చేటు. ఇవేకాదు... తెలంగాణలో రైల్వే, రోడ్ల నిర్మాణాలతోపాటు ఇతర రంగాల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చింది.

వివిధ శాఖల వారీగా బడ్జెట్ పూర్తి కేటాయింపుల తర్వాత వాస్తవాలు ప్రజల ముందుంచుతాం. అబద్దాలు, దొంగ హామీలతో పబ్బం గడపాలనుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పిన సంగతిని మర్చిపోయి కేంద్రంపై విషం కక్కడం ఆ పార్టీల దిగజారుడు తనానికి నిదర్శనం. ఇకనైనా వాస్తవాలు మాట్లాడాలని, తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్ర సహకారంపై నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని ఆయా పార్టీల నేతలకు సూచిస్తున్నాం.

# తెలంగాణ పేరు కూడా ప్రస్తావించరా..?

**బడ్జెట్‌లో ఇంతగా వివక్ష చూపడం దారుణం**

**కేంద్రబడ్జెట్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్**

**అసెంబ్లీ సమావేశాలను కుదించడంపై హరీష్ ఆగ్రహం**

హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం):
కేంద్ర బడ్జెట్‌లో మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ పేరు కనీసం కూడా ప్రస్తావించలేదని.. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని కేంద్రబడ్జెట్‌లో మొత్తంగా గుండు సున్న ఇచ్చారని మాజీ మంత్రులుసిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డిలు విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింటలో మాట్లాడుతూ... ఏపీకి అన్ని నిధులు ఇచ్చారు దానికి తాము ఏం అనటం లేదని, తెలంగాణలో కూడా 9 వెనకపడిన జిల్లాలు ఉన్నాయని.. వాటికి ఎందుకు నిధులు విడుదల చేయటం లేదని నిలదీశారు. ఇది పూర్తి నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే బాధ కలుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ పదమే ఉచ్చరించలేదు.. ఆంధ్రప్రదేశ్ పేరును అనేకసార్లు ఉచ్చరించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డితో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. పోలవరం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఏపీ రాజధానికి డబ్బులు ఇస్తామమన్నరు. రాయలసీమతో పాటు ఆంధ్రాలోని వెనుకబడిన జిల్లాలకు డబ్బులు ఇస్తమన్నరు. ప్రత్యేకంగా ఈ విషయాలను ప్రస్తావించడం సంతోషమే కానీ తెలంగాణ విషయం ఏమైంది. మరి ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది. కేంద్రంతో సత్సం బంధాలు మెయింటెన్ చేస్తున్నాం. మోదీకి దగ్గరగా ఉన్నాం.. కేంద్ర మంత్రులను రోజు కలుస్తున్నామని చెప్పారు. కనీసం తెలంగాణ ప్రస్తావన కూడా లేదు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని హరీశ్‌రావు ఆగ్రహం వెలిబుచ్చారు. తెలంగాణలో కూడా వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. విభజన ట్టం ప్రకారం తెలంగాణలో 9 జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు చొరవ చూపడం లేదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు

ఎందుకు మొండి చేయి చూపుతున్నారు. తెలంగాణ ప్రజలంటే కేంద్రానికి, బీజేపీకి ఎందుకింత నిర్లక్ష్యం. పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వొచ్చు కదా..? జాతీయ ప్రాజెక్టు ఊసేలేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావన లేనే లేదు. తెలంగాణకు మొత్తానికి గుండు సున్నా ఇచ్చారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేయడం జరిగింది. తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు.. తెలంగాణకు నిధుల్లో వాటా తేవాలని



బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇకపోతే శాసనసభ సమయాన్ని వాళ్ల పథకాల్లాగే ఎత్తేస్తున్నారని దుయ్యబట్టారు. నాలుగు

రోజుల్లో బడ్జెట్ సమావేశాలు ముగించాలని చూస్తున్నారని చెప్పారు. గతంలో వీరే 15 రోజులు ఉండాలని డిమాండ్ చేసేవారని గుర్తుచేశారు. నిరుద్యోగుల ఎజెండా పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున తాము అడిగామన్నారు. తెలంగాణ గవర్నర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక దారుణాలు, దొంగతనాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఆరు గ్యారెంటీల మీద చర్చ పెట్టాలని తాము అడిగామని చెప్పారు. రుణమాఫీ మీద మొదటి సంతకం అన్నారని... ఇప్పుడు అందరికి ఇవ్వకుండాసీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పల్లె ప్రగతి పట్టణ ప్రగతి గాలికి వదిలేశారన్నారు. రాష్ట్రం మొత్తం విష జ్వరాలు ఉన్నాయన్నారు. లోకల్ బాడీలకి ఒక్క రూపాయి ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఫీజు రియింబర్స్ మెంట్ ఇవ్వటం లేదని.. మొత్తం 9 అంశాల మీద చర్చ పెట్టాలి అడిగామని హరీశ్‌రావు గుర్తుచేశారు. గతంలో బడ్జెట్‌పై 4 నుంచి 8 రోజుల వరకు మాట్లాడిన సందర్భాలున్నాయి. మొత్తం పద్దులపై రెండు రోజుల్లో చర్చ జరగాలట. 15 డిమాండ్లపై ఒక్క రోజులోనే చర్చ పూర్తి చేయాలట. బ్జడెట్ మీద కూడా ఒకే రోజు చర్చ చేపట్టి, అదే రోజు సమాధానం ఇస్తారట. ఎన్నికల హామీలపై శాసనసభలో కూడా చర్చించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు.. ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు 10 రోజులు, 12 రోజులేనా సభ అని మాట్లాడారు. ఇప్పుడేమో నాలుగు రోజులకు కుదించేస్తున్నారు. జాబ్ క్యాలెండర్, గ్రూప్ -2, 3 పోస్టులు పెంచాలని, వీటిపై చర్చ పెట్టాలని స్పీకర్ ముందు ప్రతిపాదన పెట్టాం. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతీయువకులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. నిరుద్యోగులపై అక్రమ కేసులు పెడుతున్నారు. నిరుద్యోగు సమస్యలపైనే చర్చ చేపట్టాలని మేం గట్టిగా డిమాండ్ చేశాం. ఇదే విషయాన్ని మొన్న గవర్నర్‌కు కూడా చెప్పామని హరీశ్‌రావు గుర్తు చేశారు.

శాంతి భద్రత నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. మర్డర్లు, అత్యాచారాలు, చైన్ స్నాచింగ్‌లు పెరిగాయి. గత పదేండ్లు రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణ బాగుండే. ఈ ఏడు నెలల కాలంలో మాత్రం భయపడే పరిస్థితితులు వచ్చాయి. చేనేత కార్మికుల ఆత్మహత్యలు, వీరి విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాం. ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని, చట్టబద్ధత తెస్తామని చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమాలను ఆపేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా మంజూరు చేయాలని కోరామని హరీశ్‌రావు తెలిపారు.

## తెలంగాణకు ఇచ్చింది గుండుసున్నా

(మొదటి పేజీ తరువాయి)
ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు.ఆంధ్రప్రదేశ్‌కి నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపుల పైన, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి, ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తా వించలేదు. రాజధాని అమరావతి కోసం, పోలవరంతో, పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఏపీ ఇండస్ట్రీయల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన భారీనిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు, సంతోషమే.

కానీ ఆంధ్రప్రదేశ్‌కు బీహార్‌కి మాత్రమే ఇచ్చి. మిగిలిన 26 రాష్ట్రాలను చిన్నచూపు చూడడం నిజంగా బాధాకరం. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు, తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటింటికి తిరిగి జన సర్వే

(మొదటి పేజీ తరువాయి)
నిర్వహించాలని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్యాధికాలను ఆదేశించారు. వైరల్ ఫీవర్‌ల నివారణకు అవసరమైన మందులను ఇంటింటికి తిరిగి జన సర్వే నిర్వహించి బాధితులకు అవసరమైన మందులను అందజేయాలని మంత్రి అధికారులను, వైద్య సిబ్బం దిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అండగా నిలవాలని మంత్రి దామో దర్ రాజనర్సింహ ఆదేశించారు.

## త్వరలోనే సెమీ డే రెసిడెన్షియల్స్

(మొదటి పేజీ తరువాయి)
ట్రైప్ ప్రభుత్వ పాఠశాలలు రాబోతున్నాయని చెప్పారు. ప్రతీ మండలానికి రెండు లేదా మూడు పాఠశాలలు తొలుత రాబోతున్నాయని అన్నారు. రుణమాఫీపై ప్రతిపక్షాలు హైదరాబాద్‌లో కూర్చొని మాట్లాడొద్దని హితవు పలికారు. రుణమాఫీపై ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. స్మితా సబర్వాల్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారన్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వానికి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని చెప్పారు. బీఏసీలో బీఆర్ఎస్ నేతలు పేర్లు మార్చుకున్నారని.. అందుకే ఆ సమావేశం ఆలస్యమైందని చెప్పారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రతీ అంశంలో ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)
ధర 3వేలు తగ్గింది. గోండియాలో బంగారం ధర రూ.400, వాషిమ్‌లో రూ.2800 తగ్గింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు బ్జడెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో బంగారం, వెండి చౌకగా మారాయి. ఎందుకంటే దానిపై కస్టమ్స్ సుంకాన్ని 6శాతానికి తగ్గించారు. ఆ ప్రభావం వెంటనే బంగారం ధరలపై పడింది. బంగారం ధర రూ.4,000 తగ్గగా, వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. ఓఅచీలో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ సమయంలో, మంగళవారం 10 గ్రాములకు రూ.72,850 స్థాయిని తాకింది. బంగారంపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు ప్రకటన తర్వాత బాగా పడిపోయింది. ఇప్పుడు బంగారం ధర 10 గ్రాములు రూ.68,500 స్థాయికి చేరుకుంది.

ఓ వైపు బంగారం ధర తగ్గగా, మరోవైపు వెండి ధర కూడా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో వెండి ధర రూ.89,015కి చేరగా, అకస్మాత్తుగా రూ.4,740 తగ్గింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.84,275 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం, అగ్రి ఇన్‌ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ సెస్ 1 శాతం. ఇది కాకుండా, ఎలాటినంపై ఇప్పుడు సుంకాన్ని 6.4 శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గించారు. బంగారం,వెండిపై కస్టమ్స్ సుంకం 6శాతానికి తగ్గించారు. ఇది దేశీయ ధరలను కూడా తగ్గించవచ్చు. ఇది బంగారం డిమాండ్‌ను పెంచుతుంది.

## కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

(మొదటి పేజీ తరువాయి)
అయితే ఈ సారి అసెంబ్లీకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మంగళవారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీఏసీ సమావేశానికి ఆయనే హాజరవుతారని అంతా భావించారు. అయితే బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. సమావేశాల ఎజెండాపై చర్చించారు. అయితే కేసీఆర్ మాత్రం మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి హాజరై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కొందరు పార్టీ నేతలు మాత్రం బడ్జెట్ రోజు అసెంబ్లీకి వస్తారని చెబుతున్నారు. అయితే హరీశ్ రావు మీడియాతో చేసిన చిట్ చాట్ లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో లేదో..? చెప్పం.. అది మా స్ట్రాటజీ అంటూ దాటవేశారు. మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో ఎల్పీ మీటింగ్ నిర్వహించిన కేసీఆర్ తొమ్మిది అంశాలపై సభలో చర్చించాలని సూచించారు. అయితే ఈ సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అనారోగ్యం కారణంగా గైర్హాజరయ్యారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ఆలస్యంగా సమావేశానికి వచ్చారు. స్వయంగా పార్టీ చీఫ్ కేసీఆర్ హాజరైన సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు డుమ్మా కొట్టడం బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

అయితే, ఎల్పీ సమావేశానికి గైర్హాజరైన వారిలో కొందరు పార్టీ మారబోతున్నట్లు గత కొంత కాలంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ అధ్యక్షన జరిగిన బీఆర్ ఎస్ ఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు మాణిక్యరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ గౌడ్ తోపాటు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి డుమ్మాకొట్టారు. సమావేశానికి హాజరుకాని వారు పార్టీ మారుతున్నారా ఏంటీ అనే సందేహాలు, చర్చ మొదలైంది.

# ఇది సామాన్యుడి బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి..)
ఉచిత విద్యుత్
ఐదు వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు
మీావీజులకు క్రెడిట్ గ్యారంటీ పథకాలు
త్వరలో రూ.100 కోట్ల రుణాలు ఇచ్చే కొత్త పథకం
తనఖాలు, గ్యారంటీలు లేకుండా.. యంత్రపరికరాల కొనుగోలుకు టెర్మ్ రుణాలు
100 నగరాల్లో ప్లగ్ & ప్లే తరహా పారిశ్రామిక పార్కులు
దేశంలో చిన్న ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ప్రోత్సాహం
వారణాసి తరహాలో గయాలో టెంపుల్ కారిడార్
భారీగా పెరిగిన పన్నుశాతం
ప్లాస్టిక్ ఉత్పత్తులపై భారీగా పెరిగిన పన్నుశాతం
ప్లాస్టిక్ ఉత్పత్తులపై 25 శాతం పెరిగిన పన్ను

ఆదాయపు పన్నుపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేల నుంచి రూ.75 వేలకు పెంచగా.. కొత్త పన్ను విధానంలో ఉన్నవారు మాత్రమే దీని వల్ల ప్రయోజనం పొందుతారు.

### కొత్త పన్ను విధానంలో మార్పులు

- సున్నా నుంచి రూ.3 లక్షల వరకు పన్ను సున్నా
- రూ.3-7 లక్షల వరకు 5 శాతం పన్ను
- రూ.7-10 లక్షల వరకు 10 శాతం పన్ను
- రూ.10-12 లక్షల వరకు 15 శాతం పన్ను
- రూ.12- 15 లక్షల 20 శాతం శాతం పన్ను
- రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను
- కొత్త విధానంలో రూ.17,500 పన్ను ఆదా
- స్టాండర్డ్ డిడక్షన్ రూ.50వేల నుంచి రూ.75 వేలకు పెంపు

### కేంద్ర బడ్జెట్ - రూ.48.21 లక్షల కోట్లు

కేంద్ర బడ్జెట్ పరిమాణం రూ.48.21 లక్షల కోట్లు
మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు
ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు అంచనా
నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు
సంప్రదింపుల కమిటీ సిఫార్సుల ఆధారంగా త్వరలో నిర్ణయం

### వేతనజీవులకు ఊరట

స్టాండర్డ్ డిడక్షన్ రూ.50వేల నుంచి రూ.75 వేలకు పెంపు
క్యాపిటల్ గెయిన్స్ విధానం సరళీకరణ.. లాంగ్ టర్మ్ గెయిన్స్‌పై 12.5 శాతం పన్ను
క్యాపిటల్ కనిష్ఠ పరిమితి రూ.1.25 లక్షలు
స్టార్టప్‌లకు ప్రోత్సాహకం.. ఏంజెల్ ట్యాక్స్ రద్దు

### బడ్జెట్‌లో ఊరట

- తగ్గనున్న బంగారం, వెండి ధరలు
- సెల్‌ఫోన్లపై 15 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గింపు
- లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గింపు
- మూడు క్యాన్సర్ మందులపై జీఎస్టీ తొలగింపు
- ఎక్స్‌రే మిషన్లపై జీఎస్టీ తగ్గింపు
- 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు
- సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు
- రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

### ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల విధానంలో సరళీకరణ

ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల విధానంలో సరళీకరణ
ఇతర దేశాల్లో భారత్ పెట్టుబడుల విధానంలో సరళీకరణ
వాణిజ్య అనుకూల విధానాలకు జన్ విశ్వాస్ బిల్లుతో మరిన్ని సంస్కరణలు
భవిష్యత్ తరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు
యూఎల్ పిన్ ద్వారా ప్రతి భూకమతానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయింపు
ప్రతి భూకమతానికి యూఎల్ పిన్ నెంబర్ కేటాయింపు
ప్రతి భూకమతాన్ని భూ ఆధార్ ద్వారా గుర్తింపు
ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు
దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు

### ఉద్యోగాలు - నైపుణ్యాలు

ఐదు పథకాల కోసం PM ప్యాకేజీ
విద్య, ఉద్యోగాలు నైపుణ్యాల కోసం రూ.2 లక్షల కోట్లు
ఇందులో ఈ ఏడాదిలో రూ.1.48 లక్షల కోట్లు
ఉన్నత విద్యారుణాలకు రూ.10 లక్షలు
ఆఫ్‌షోర్ మైనింగ్‌కు నూతన విధానం
మినరల్ మిషన్ ద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా కీలక ఖనిజాల గుర్తింపు, ఎగుమతులకు ప్రణాళిక
సాగరగర్భంలో ఖనిజ నిక్షేపాల అన్వేషణ, తవ్వకాల కోసం ప్రత్యేక ప్రణాళిక

### బిహార్‌కు బడ్జెట్‌లో నిధుల వరద

- బిహార్‌లో రూ.21,400 కోట్లతో 2400 మెగావాట్ల పవర్‌ప్లాంట్
- ఎయిర్‌పోర్టులు, మెడికల్ కాలేజీలు, స్పోర్ట్స్ సదుపాయాలు
- బిహార్‌కు నిధుల కల్పనకు బ్యాంకుల ద్వారా రుణాలు

### తయారీరంగానికి కేటాయింపులు..

MSMEలకు క్రెడిట్ గ్యారంటీ పథకాలు
త్వరలో రూ.100 కోట్ల రుణాలు ఇచ్చే కొత్త పథకం
తనఖాలు, గ్యారంటీలు లేకుండా యంత్రపరికరాల కొనుగోలుకు టెర్మ్ రుణాలు

### బడ్జెట్ థీమ్.. తొమ్మిది అంశాలు

వ్యవసాయంలో ఉత్పాదకత పెంచడం
ఉద్యోగం, నైపుణ్యాలు పెంచడం
మానవ వనరుల అభివృద్ధి-సామజిక న్యాయం
తయారీరంగం, సేవలు
పట్టణాల అభివృద్ధి
ఇంధన భద్రత
మౌలిక వసతుల అభివృద్ధి
ఆవిష్కరణలు, పరిశోధన-అభివృద్ధి
కొత్తతరం సంస్కరణలు

### చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం

- ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్‌బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు
- ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు
- 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పన
- వంద నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే తరహాలో పారిశ్రామిక పార్కులు
- 12 విస్తృతస్థాయి పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు
- పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాల నిర్మాణం
- కార్మికుల నివాసం కోసం పారిశ్రామిక కేంద్రాల్లో డార్మిటరీ తరహా ఇళ్ల నిర్మాణం
- పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం
- రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం
- అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు
- ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం
- పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం
- భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైంది
- విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం
- విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం
- హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు

### అమరావతి నిర్మాణానికి ప్రత్యేక ఆర్థిక సాయం

- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక ప్రాధాన్యం
- అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రత్యేక ఆర్థిక సాయం
- రూ.15 వేల కోట్లు కేటాయించిన కేంద్రం
- వివిధ ఫైనాన్స్ సంస్థల నుంచి నిధుల కల్పన
- పోలవరం ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలని నిర్ణయం
- ఆర్థికవృద్ధి కోసం అదనపు కేటాయింపులు
- చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
- వచ్చే ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల అభివృద్ధి
- నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తాం
- భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
- స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంపు
- వచ్చే ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల అభివృద్ధి
- నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తాం
- భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
- స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంపు
- రూ.26 వేల కోట్లుతో బిహార్‌లో నూతన హైవేలు, వంతెనల నిర్మాణం

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సదుపాయాలు, నిధులు కేటాయించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బిహార్, జారండ్‌తో పాటు ఏపీకి ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.

ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనను 5 సంవత్సరాలు పొడిగించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.

2014 నుంచి మోదీ సర్కారుకు ఇది 13వ బడ్జెట్ కాగా.. ఆర్థికమంత్రిగా నిర్మలా సీతారామన్ ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్నారు.

2047కల్లా వికసిత్ భారత్ అనే లక్ష్యానికి తగినట్లు బడ్జెట్‌ను రూపకల్పన చేశారు.

# వికసిత్ భారత్ బడ్జెట్.. కుర్చీ బచావో బడ్జెట్!

(మొదటిపేజీ తరువాయి..)
కేటాయించలేదు? మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి, రీజనల్ రింగ్ రోడ్డుకు... ఏ విషయంలోనూ తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించలేదు.

ఐటీఐఆర్ గురించి ప్రస్తావించలేదు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది బోగస్ నినాదంగా మార్చారు. వికసిత్ భారత్ లో తెలంగాణ భాగం కాదని ప్రధాని భావిస్తున్నారు. ఇది వికసిత్ భారత్ బడ్జెట్ కాదు.. ఇది కుర్చీ బచావో బడ్జెట్... బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాల అభివృద్ధికి నిధులు కేటాయించలేదు. ఇంతటి వివక్ష, కక్షపూరిత వైఖరి ఎప్పుడూ చూడలేదు. బీజేపీకి తెలంగాణ నుంచి ఓట్లు సీట్లు మాత్రమే కావాలి.. కానీ అభివృద్ధి పట్టదా?

బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కిషన్ రెడ్డి బాధ్యత వహించాలి.

కేంద్ర వైఖరికి నిరసనగా కేంద్ర మంత్రివర్గం నుంచి కిషన్ రెడ్డి రాజీనామా చేసి బయటకు రావాలి. తెలంగాణకు ఐఐఎం ఇవ్వం అని కేంద్రం చెప్పినా... కిషన్ రెడ్డి ఎందుకు మంత్రివర్గంలో కొనసాగాలి? ప్రధానిని మేం పెద్దన్నగా భావిస్తే... ఆయన దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. కేవలం క్విడ్ ప్రో కో విధానంలో కుర్చీ కాపాడుకునేందుకే ప్రధాని బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చారు. తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో కాంగ్రెస్ నిరసన తెలుపుతుంది.

విభజన చట్టం కేవలం ఏపీకి మాత్రమే కాదు.. తెలంగాణకూ వర్తిస్తుంది... బడ్జెట్‌ను సవరించి బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు ప్రాజెక్టు, మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి. లేకపోతే బీజేపీకి తెలం గాణలో నూకలు చెల్లినట్లే. కిషన్ రెడ్డి మౌనం, బానిస మన స్తత్వంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. మంత్రి పదవి కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ వద్ద తాకట్టు పెట్టొద్దు. పోలవరానికి నిధులు ఇచ్చినప్పుడు.. తెలంగాణలో పాలమూరు ఎత్తిపోతలకు ఎందుకు నిధులు ఇవ్వరో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి.

పార్లమెంట్‌లో నిరసనకు బీజేపీ ఎంపీలూ కలిసి రావాలి. తెలంగాణపై మోదీ కక్షపూరిత వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోంది. ఇది ఇలాగే కొనసాగితే మరో ఉద్యమం తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## జలమండలిలో ముగ్గురికి
# కారుణ్య నియామకం

సిటీ బ్యూరో, జూలై23(నమస్తే ఉదయం): జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగానే మరణించిన ముగ్గురి ఉద్యోగుల వారసులకు.. వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి ఈ నియామక పత్రాలను మంగళవారం వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ.. కష్టపడి పని చేసి బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ వాసుదేవనాయుడు, పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

# జలమండలి డీజీఎం, మేనేజర్ బదిలీ

**బదిలీ అయిన డీజీఎం జమీల్, మేనేజర్ నరసింహారెడ్డిలకు సన్మానం**

రాజేంద్రనగర్, జూలై 23(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ జమిల్ అల్తాఫ్ హుస్సేన్, మేనేజర్ రామ్ నర్సింహారెడ్డిల వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం బుద్వేర్ లోని




బదిలీ అయినా జలమండలి డిజిఎం జమీల్, మేనేజర్ నరసింహారెడ్డిలను సన్మానిస్తున్న జిఎం సాయి లక్ష్మి, అధికారులు

జలమండలి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు జమీల్ సాహెబ్ నగర్ లోని ట్రాన్స్మిషన్ కు బదిలీ కాగా రామ్ నర్సింహారెడ్డి పెద్ద అంబర్పేట్ జలమండలి కార్యాలయానికి బదిలీ అయ్యారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్యాల శ్రీధర్ మేనేజర్లు పి వినాయక్ శ్రావ్య రెడ్డి సాయి రెడ్డి అబ్దుల్ ఖాదర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ
# కంచెలు ఏర్పాటు చేయాలి

**కంచ లేకపోవడంతో ప్రమాదాల గురవుతున్న ప్రజలు**

రాజేంద్రనగర్, జూలై 23(నమస్తే ఉదయం): విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ ప్రమాదాలు జరగకుండా కంచె ఏర్పాటు చేయాలని సిపిఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి కురుమయ్య విద్యుత్ శాఖ అధికారులను కోరారు.
మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్ విద్యుత్



ఏఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు కురుమయ్య

కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్‌కు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచలేకపోవటం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, చెత్త గడ్డి లను తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి ఎం కురుమయ్య. పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్ మోహన్. కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిఎం కురుమయ్య మాట్లాడుతూ... రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలో గల ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ప్రమాదాలు జరగకుండా కవచాలు ఏర్పాటు చేయాలని కోరారు. కరెంట్ లోపలికి వెళ్లిన చెట్లను. తొలగించి.

ప్రజలకు రక్షణ కల్పించాలని. విద్యుత్ అధికారులను కోరడమైనది . విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఎలాంటి రక్షణ లేకుండా ఉండటం వలన చిన్న పిల్లలు, మూగజీవాలు, ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. విద్యుత్ వైర్లలోకి చెట్ల కొమ్మలు పెరిగి వైర్లలోకి వెళ్లడంతో. కరెంటు షాక్ తదితరాలు జరగడానికి. అవకా శాలు ఉన్నాయి కనుక వైర్లలో వెళ్లిన చెట్లను కట్ చేసి . ప్రజల మానప్రాణాలకు రక్షణ కల్పించాలని. కోరారు. ఈ కార్యక్రమంలోజిఎం కురుమయ్యతోపాటు, ఎస్ మోహన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ అధికారులు శ్రీనివాస మాట్లాడుతూ పై అధికారి రత్నాకరావు దృష్టికి తీసుకెల్లి జాగ్రత్తలు తీసుకుంటామని విద్యుత్ అధికారి హామీ ఇచ్చారు.

# దివ్యాంగులను అవమానించడం సరికాదు

**స్మిత వ్యాఖ్యల వెనక వేరే కోణం: సీతక్క**

హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం): దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు తగవని మంత్రి సీతక్క అన్నారు. ఆ వ్యాఖ్యలు దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయని.. దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎల్పీ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్‌చాట్ నిర్వహించారు. ‘స్మితా సభర్వాల్‌లో ఫ్యూడల్ భావజాలం ఉంది. ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. ఫిజికల్ ఫిట్‌నెస్ దేవుడు ఇచ్చేది.. ఐఏఎస్, ఐపీఎస్‌ల పని వేరు. అనాధిగా ఒక మనస్తత్వం ఉన్న వారికి ఇలాంటి ఆలోచనలు వస్తాయి. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలి. ఇలాంటి వైకల్యం గురించి ఆలోచించే వారికే మానసిక వైకల్యం ఉంటుంది. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారు. ఇతరుల సమర్థతను గుర్తించాలి. ఈ విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లి ఉంటుంది. నేను కూడా తీసుకెళ్తాను‘ అని సీతక్క తెలిపారు.





## వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న
# ఇద్దరు నిందితులు అరెస్ట్..

### 15 తులాల బంగారం స్వాధీనం..

రాజేంద్రనగర్,జులై 23 (నమస్తే ఉదయం):
పోలీసులకు చిక్కకుండా మూడు సంవత్సరాలుగా చైన్ స్నాచింగ్ ల కుపాల్పడుతున్న ముఠా సభ్యులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం రాజేంద్రనగర్ జోన్ డిసిపి కార్యాలయంలో డిసిపి చింతమనేని శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు.రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ బస్ స్టాప్ వద్ద ఈనెల 16వ తేదీన మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును ఇద్దరు నిందితులు అపహరించుకు పోయారు.కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు మూడు సంవత్సరాల నుండి వరుసగా చైన్ స్నాచింగ్ జరుగుతున్న బుద్వేల్ బస్ స్టాప్ పై ఓ కన్నేసి ఉంచారు.చైన్లు స్నాచింగ్ చేస్తున్న వ్యక్తులను క్రైమ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ క్రైమ్ కానిస్టేబుల్ వసంత్ కుమార్ తనదైన శైలిలో నిందితులను పట్టుకున్నారని తెలిపారు.సీసీ కెమెరాలతో పాటు బస్సు నెంబర్ కనిపెట్టిన తర్వాత ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టారని అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా పులిగిరి విలేజ్ తిమ్మాపూర్ మండల్ కు చెందిన ముదవత్ పాండు (35),ముదవత్ సేవియా (23) వీరు ఇన్ ఇద్దరు దాదాపుగా మూడు సంవత్సరాల నుండి బుద్వేల్ బస్ స్టాప్ లో బస్సు కోసం ఆగి ఉన్న మహిళలని టార్గెట్ చేస్తూ రాత్రి చీకటి పడగానే మహిళా మెడల నుంచి చైన్స్ స్నాచింగ్ చేసిన వెంటనే యూనివర్సిటీ గోడ లోపలికి దూకి అక్కడి నుండి ఆరాంఘర్ వైపుగా వెళుతున్న వాహనాలు ఎక్కి పారిపోయే వారని తెలిపారు.మూడు సంవత్సరాల నుండి పోలీసులకు ఎలాంటి ఆధారాలు లేకుండా ఈ చైన్‌స్నాచింగ్ పాల్పడుతున్నారు. రాజేంద్రనగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ గత మూడు సంవత్సరాలుగా వరుసగా చైన్ స్నాచింగ్ జరుగుతుండడంతో ఎలా అయినా ఈ కేసును చేదించాలని స్నాచింగ్ అయిన రోజు నుంచి వరుసగా మూడు రోజులు పోలీసులు కునుకు లేకుండా ఆధారాలను సేకరించారు.వీరిని అదుపులోకి తీసుకున్న తర్వాత వీరి దగ్గర నుండి దాదాపుగా ఆరు చైన్లు 11 లక్షల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.నిందితులు ఇద్దరినీ రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. స్నాచర్లను పట్టుకోవడంలో కష్టపడి పని చేసిన డిఐ గంగాధర్ తో పాటు క్రైమ్ కానిస్టేబుల్ వసంత్ లను డిసిపి చింతమనేని శ్రీనివాస్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఏసీపి శ్రీనివాస్, డిఐ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**పోలీసులకు మహిళల కృతజ్ఞతలు...**

చైన్ స్నాచింగ్ జరిగి మూడు సంవత్సరాల అవుతుంది. మావద్ద దొంగిలించిన బంగారం తిరిగి తమకు లభింస్తుందన్న ఆశను సైతం కోల్పోయామని కానీ పోలీసులు మూడు సంవత్స రాలు క్రితం కోల్పోయిన తమ బంగారాన్ని ఇప్పించారని మహి ళలు తెలిపారు.

మహిళలు తిరిగి వారి బంగారాన్ని రికవరీ చేసిన పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం

**తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి**

**తెలంగాణ ప్రజలు కార్మికులు బిజెపికి ఓట్లు వేసి ఎనిమిది మందిని పార్లమెంటుకు పంపిస్తే కేంద్రం బడ్జెట్‌లో మనకు నిధులు కేటాయించలేదు**

**ప్రభుత్వ రంగాల ప్రస్తావన లేకుండా నిరుద్యోగం పేదరికాన్ని పెంచేందుకు ప్రైవేట్ వ్యాపార రంగాల అభివద్ధి బడ్జెట్ రూపొందించారు.**

**ప్రజలు వినియోగ దారులకు ధరలు, పన్నులు తగ్గించకుండా వ్యాపార ఉత్పత్తి దారులకు తగ్గించారు**

**రైతులకు మద్దతు ధరలు ఇవ్వలేక గాలికి వదిలేశారు**

**30కోట్ల అసంఘటిత రంగ కార్మికులను పట్టించుకోలేదు**

**80 కోట్ల సామన్య ప్రజలకు బాధలు పట్టించుకోకుండా ధరలు తగ్గించలేదు**



రాజేంద్రనగర్, జూలై 23(నమస్తేఉదయం): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు మొండిచేయి చూపిందని మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మంగళవారం కేంద్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓట్లేసినా కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు ఇవ్వకపోవడం వివక్షతో పాటు చిన్న చూపు చూసిందన్నారు. మాచర్ల గద్వాల రైల్వే నిర్మాణం,నవోదయ విద్యాసంస్థలు ఏర్పాటు వంటి వాటికి నిధులు ఇవ్వలేదని తెలంగాణ విభజన చట్టంలో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ ,గిరిజన యూనివర్సిటీకి, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అలాగే ఇతర తెలంగాణకు ప్రత్యేక నిధులు ఏవి అని ప్రశ్నించారు.. ఎన్నికల ముందు ప్రధానమంత్రి పలు ఎన్నికల సభల్లో బిజెపి మళ్లీ దేశంలో అధికారంలోకి వస్తే తెలంగాణకు అన్ని విధాలుగా బడ్జెట్ లో ఆదుకుంటామని గొప్పలు చెప్పి ఓట్లు దండుకొని నేడు అధికారంలోకి వచ్చి తెలంగాణకు మొండి చేయి చూపెట్టడం బాధాకరమని అన్నారు.. అన్ని రంగాల్లో బడ్జెట్ తెలంగాణకు మోసం చేసిందన్నారు. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే మాట్లాడని బిజెపి తెలంగాణ ఎంపీలు వీరికి పదవులు ఎందుకు ఇంత అన్యాయం జరుగుతుంటే రాజీనామా చేసి ఢిల్లీలో కొట్లాడాలని అన్నారు బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణకు నిరాశపరిచిందని, తెలంగాణ అంటే శత్రువుగా మోడీ బీజేపీ ప్రభుత్వం రాజకీయ కారణాలను చూడటం దుర్మార్గం అన్నారు.

దేశంలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలిం చడానికి ఎలాంటి ప్రతిపాదన ఈ బడ్జెట్లో లేదు, ప్రభుత్వ రంగాల ఏర్పాటు పరిశ్రమల రక్షణ, కొత్తగా నిర్మాణం వంటి ప్రయత్నాలు ఏమి చేయలేదంటే దీని అర్థం దేశాన్ని మొత్తం బడ వ్యాపారుల కోసం వారి చేతుల్లోకి పరిశ్రమలను నెట్టి వారికి మాత్రమే ఈ బడ్జెట్ లో రాయితీలు ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేది లేదన్నట్లు ప్రైవేట్ ఉత్పత్తులకు రాయి తీలు ఇచ్చారు , ప్రభుత్వరంగ పరిశ్రమల కు,సామాన్యులకు,వినియోగదారులకు ఎలాంటి ఉపయోగకరమైన ప్రతిపాదనలు, ధరల తగ్గింపు ఈ బడ్జెట్ లో లేవన్నారు. 500పెద్ద ప్రైవేట్ కంపెనీల్లో కోటి ఉద్యోగాలు కల్పిస్తామని నిర్మల సీతారామన్ ప్రకటించడం దీనికి అద్దం పడుతుంద న్నారు. 30కోట్ల అసంఘటిత కార్మికులను,80కోట్ల సామాన్య ప్రజలను గాలికొదిలేసి 2047కల్ల వికసిత భారత్ అని ప్రకటించడమంటే ఇది ప్రైవేట్ శక్తులకు మాత్రమే అన్నట్లుందని పేర్కొన్నారు. 5ఏళ్లుగా ధర్నాలు చేసిన రైతులకు మద్దతు ధరలు ఎంతఇస్తారో చెప్పకుండా మాటలకే పరిమితం చేసి తప్పించుకున్నారని ఎద్దేవా చేశారు. ఇలా మొత్తం బడ్జెట్ సామాన్యుల వ్యతిరేక, వ్యాపారుల అనుకూల బడ్జెట్ ఉందని జైపాల్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణకు బడ్జెట్ తీరని అన్యాయం చేసిందన్నారు.

## బాబుల్‌రెడ్డినగర్ అంగన్వాడి కేంద్రంలో
# చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం..

రాజేంద్రనగర్,జులై 23 (నమస్తే ఉదయం):
అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాలపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మజా అన్నారు.

అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి సెక్టార్ బాబుల్ రెడ్డినగర్ లో అనిత టీచర్ అంగన్వాడీ కేంద్రం,మాధవి టీచర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షర బ్యాసం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజా మాట్లాడుతూ... అంగన్వాడీలో ఎలాంటి ఒత్తిడి లేకుండా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తు న్నామని, అంగన్వాడి కేంద్రాలను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సరస్వతిదేవి పూజ కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారన్నారు.

చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అనంతరం అక్షరాభ్యాసం చేయిం చిన చిన్నారులతో అక్షరాలను దిద్దించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనిత ,అంగన్వాడీ టీచర్ కనకవ్వ,అనిత,మాధవి, ఆర్పీ హేమలత, ఆశ వర్కర్ లక్ష్మి,రేణుక, మంగ, మణెమ్మ, సునీతశర్మ, సంగీత, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ సమావేశాలు కుదించడం సరికాదు

**తక్కువ రోజులు ఉన్నప్పుడు ముందే ప్లాన్ చేయాలి**

**బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్,జూలై23(నమస్తే ఉదయం): అసెంబ్లీలో మాట్లాడాలంటే ఎందుకు జంకుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రతిపక్షాల గొంతు వింటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ప్రతిపక్షాల దాడి నుంచి తప్పించుకునేందుకే నాలుగు రోజులు అసెంబ్లీ రన్ చేస్తున్నారని ఆరోపించారు. డిమాండ్స్ పై మూడు రోజులు మాత్రమే డిస్కషన్స్ పెట్టారు. 31 లోపు ద్రవ్య వనిమయ బిల్లు పాస్ కావాలంటే బడ్జెట్ సమావాఏశాలు ముందు పెట్టాలని తెలీదా? అని ప్రశ్నించారు. మూడు, నాలుగు రోజులు బడ్జెట్ సెషన్ పెట్టడం అప్రజాస్వామికమన్నారు. మేం 18 అంశాలు వారి దృష్టికి తీసుకెళ్లాం. అందులో ఒకటి, రెండు అంశాలే చర్చకు వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్, సాగు నీరు, ఉద్యోగాల ఖాళీలు, విద్యా రంగ సమస్యలు, ఇలా 18 రోజులు రోజుకి ఒక్క అంశం మీద చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పునాదుల మీద నడుస్తున్నదని విమర్శించారు. కాగా, ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. రేపు పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం.



# పోచమ్మ ఆలయ స్థలంలో ఉన్న కల్లు కంపౌండ్‌ను తొలగించాలి..

**శంషాబాద్,జులై 23(నమస్తే ఉదయం):** శంషాబాద్ పట్టణంలోని ఎయిర్ పోర్ట్ కాలనీ సర్వేనంబరు 626 లోని పోచమ్మ దేవాయలయానికి సంబంధించిన 200 గజాల స్థలంలో అక్రమంగా కొనసాగుతున్న కల్లుకంపౌండ్ ను వెంటనే తొలగించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు.బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు బూడిద బిక్షపతి సభ్యులు బూడిద శివ తదితరులు మాట్లాడుతూ.. ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా దేవాలయానికి కేవలం ఇరవై మీటర్ల పరిధిలోనే కల్లుకంపౌండ్ కొనసాగుతుండడంతో మహిళలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆలయ స్థలంలో ఉన్న కంపౌండ్ను తొలగిస్తామని గతంలో చెప్పిన యజమానులు ప్రస్తుతం పట్టించుకోవడంలేదన్నారు.

విక్రయదారులు గుడి స్థలం కాకుండా పక్కనే ఏర్పాటు చేసుకున్న ప్రత్యామ్నాయ స్థలంలోపాటు ఆలయ స్థలంలో కూడా యధాతథంగా అమ్మకాలు జరుపుతున్నారన్నారు. కంపౌండ్ యజమానులు స్వచ్ఛందంగా తొలగించకపోతే జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరిండెంట్,డీసీపీలను కాలనీ ప్రజలంతా కలిసి న్యాయం చేయాల్సిందిగా విన్నవించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో మేకల జంగయ్య, చల్లా గాల్‌రెడ్డి తదితరులున్నారు.





టిఆర్ఎస్ నాయకుడు పూర్ణచందర్ రెడ్డికి కమలం పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

# బిజెపిలో చేరిన పూర్ణచందర్ రెడ్డి

**శంషాబాద్, జూలై 23( నమస్తే ఉదయం):** టిఆర్ఎస్ పార్టీశంషాబాద్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు కొలను పూర్ణచందర్ రెడ్డి మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ముఖ్యంగా శంషాబాద్ పట్టణంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. పార్లమెంట్ సభ్యుడు హెూండా విశ్వేశ్వర్ రెడ్డి. నియోజకవర్గ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పార్టీ పటిష్టానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్. జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్. మున్సిపల్ అధ్యక్షుడు కొనమోల దేవేందర్. కొలను ప్రదీప్ రెడ్డి. కొలను జగ్జీవన్ రెడ్డి తదితరుల సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనను ఆ పార్టీ సీనియర్ నాయకులు అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**శంషాబాద్, జూలై 23(నమస్తే ఉదయం):** కవ్వగూడ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద మంజూరి అయిన చెక్కులను మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు. కవ్వగూడ మాజీ సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో




లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో లబ్ధిదారులకు సకాలంలో చెక్కులను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆయన ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారని తెలిపారు. ప్రకాష్ గౌడ్ నేతృత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని రమేష్ యాదవ్ పేరుకొన్నారు.

# కేంద్ర బడ్జెట్ తెలంగాణపై వివక్ష

**గద్వాల,జూలై23(నమస్తే ఉదయం):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలసీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపడం రాజకీయ వివక్ష స్పష్టంగా కన్పిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి అంజనేయులు అన్నారు. మంగళవారం పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ విభజన హామీల కు నిధులివ్వలేదని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, యూనివర్శిటీల ఏర్పాటు,కొన్ని రైల్వే కొచ్ ల నిర్మాణం రైలు మార్గాలు ఏర్పాటు వంటి వాటిని విస్మరించిదన్నారు. అలాగే దేశంలో నిరుద్యోగం, పేదరికం నిర్మూలించడానికి ఎలాంటి ప్రతిపాదన బడ్జెట్‌లో లేదన్నారు. ప్రభుత్వ రంగాల పరిశ్రమల రక్షణ, కొత్తగా నిర్మాణం వంటి ప్రయత్నాలు ఏమి చేయలేదంటే దీని అర్థం దేశాన్ని మొత్తం బడ వ్యాపారుల కోసం వారిచేతుల్లోకి పరిశ్రమలను నెట్టి వారికి మాత్రమే ఈ బడ్జెట్‌లో రాయితీలు ఇచ్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలకు సామాన్యులకు వినియోగదారులకు ఎలాంటి ఉపయోగకరమైన ప్రతిపాదనలు ధరల తగ్గింపు ఈ బడ్జెట్లో లేవన్నారు. 2047కి వికసిత భారత్ అని ప్రకటించడం ప్రైవేట్ శక్తులకు మాత్రమే అన్నట్లుందన్నారు. మద్దతు ధరలు ఎంతని చెప్పకుండా మాటలకే పరిమితం చేశారన్నారు. ఇలా మొత్తం బడ్జెట్ సామాన్యుల వ్యతిరేక వ్యాపారుల అనుకూల బడ్జెట్ ఇది తెలంగాణకు తీరని అన్యాయ బడ్జెట్ అని పేర్కొన్నారు.



## నిరంతరంగా కురుస్తున్న వర్షాల నుండి
# ఉద్యాన పంటల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**రాజేంద్రనగర్, జూలై 23(నమస్తే ఉదయం):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ఉద్యాన పంటలకు నష్టం జరగొచ్చు అని క్షేత్రస్థాయిలో పంట నివారణకు సూచనలు పాటించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి పొలాల్లో నష్ట తీవ్రత అధికం. ఈ వర్షాల కారణంగా పోషక సరఫరాజు అంతరాయం కలుగుట, పంటంలో పురుగులు, తెస్యులి బెడద ఎక్కువగా ఉంది.

నష్ట తీవ్రతను తగ్గించుటకు తక్షణ చర్యలు చేపట్టాలి. ముందుగా రైతులు తను పొలంలో నిలిచిన అఖర నీటిని తీసివేయాలి. పంట 13-0-45 5ఏ లేటరు నీటికి చొప్పున పినిగం చేసుకోం కూరగాయ పంటలలో మొక్కల మొదళ్ళకు మట్టిని ఎగదోయిలు, 19-19-19 5 లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలి.

ఇనుము ధాతువు లోప నివారణకు అన్నవిషం నిమ్మ ఉప్పు కలిపి పిచికారి చేయుట. ఆరో మచ్చ, పక్షి కనాన్ని తెగులు నివారణకు కార్బెండ జమ్ం మ్యాంకోజెబ్ మందు 2.5 లీటరు నీటికి కలిపి పిచదేవ్ చేయాలి. బాక్టీరియా ఆకు మచ్చ తెగులు ని రిసీవ్ కాపర్ అల్సి క్లోరైడ్ 30ది ం ప్లాంటామైనస్ కలిపి పిచికారి చేసుకోవాలి.

పండ్ల తోటల్లో ప్రధానంగా మామిడిలో విరిగిన కొమ్మలను కత్తిరించి. బోర్డ పేస్టు రాజ కాపర్ అన్సి క్లోరైడ్ పూయాలి. పండ్ల చెట్లూ Co ప్రతి చెట్టుకో కా0లఽ్రి య 400ఏ MOP 25 కిలోల పరుపుల ఎరువు వేసుకోవాలి. ద్రాక్ష పంటలో ఆటరో నీటికి 3 ఏ 0-52-34 ఎరుద్ర వారం వ్యవదిలో 2-3 సార్లు పిచికారి చేయాలి. బూజు తెగులు నివారణకు బోర్డా మిశ్రమం తిని కాపర్ ఫైట్రెక్టడ్ పింకిరి చేసుకోవాలి. బత్తాయి కాయ కుళ్ళ నివారణ కార్బెండజిన్స్ నీటితో పిచికారి చేయాలి.జామలో పోషక లోప సవరణగా మెగ్నిషియం సర్ ఫైట్ 56 లీటరు నీటికి చొప్పున పిచ్కారి చేయాలి.

ఈ చర్చలు చేపట్టను తక్కువ నష్టం ప్రధాన శాస్త్రవేత్త టి.సూష్ కుమార్ రెడ్డి, తెలంగాణ వి మండలం అగిపతి, డాక్టర్ డి అనిత కుమారి, ప్రధాన శాస్త్రవేత్త, పరిశోధనా స్థానం డాక్టర్ లక్ష్మి నారాయణ లు రైతులకు సూచనలు చేశారు.

# భవానికాలనీ అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

**రాజేంద్రనగర్,జులై 23(నమస్తే ఉదయం):** మైలార్ దేవులపల్లి డివిజన్ భవానికాలనీలో నూతనంగా ఎన్నికైన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ ఎమ్మెల్యేను శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నూతన కమిటీని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...భవాని కాలనీ అభివృద్ధికి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వారధిగా నిలవాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులు కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు అయినప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

భవాని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని,ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు,కాలనీ వాసులందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.



ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటు పడాలని, అప్పుడే ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దటానికి వీలవుతుందన్నారు.ఎమ్మెల్యేను మర్యాదపురం కలిసిన వారిలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ యాదవ్,ప్రధాన కార్యదర్శి అక్కెం కృష్ణ యాదవ్,వైస్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, కోశాధికారి మమ్మద్ ఇజాజ్, సహాయ కార్యదర్శి జి.శ్రీనివాస్ యాదవ్,ప్రచార కార్యదర్శి బండి నరోత్తం రెడ్డి, ఎలక్షన్ కమిటీ సభ్యులు రామారావు, మోహన్, తదితరులు ఉన్నారు.



# వైద్య సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం :ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి


**మల్కాజిగిరి, జూలై 23(నమస్తే ఉదయం):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరం లాంటిదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఎల్.ఓ.సి.లను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. నేరేడ్ మెట్ డివిజన్ కు చెందిన జనార్ధన్ రావు కు లక్ష పదివేల రూపాయలు, అల్వాల్ డివిజన్ కు చెందిన గోవింద రాజుకు 1,75వేల రూపాయలు ,అల్వాల్ కు చెందిన భాగ్య లక్ష్మీకి 1 లక్ష 75 వేల రూపాయలు, వెంకటాపురం మచ్చ బొల్లారం కు చెందిన

వెంకటేష్ కి 1లక్ష 75 వేల రూపాయలు ఎల్‌ఓసిలను వైద్యం కోసం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డోలీ రమేష్, ఉష, సంతోష్ గుప్తా, శైలెందర్ తదితరులున్నారు.

# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,జులై 23(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు,ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆయన



స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రితో ఎమ్మెల్యే భేటీ రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధిపై చర్చించారు.నియోజకవర్గ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ అభివద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రికి వినిపించారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733